


# నవభూమి

జిల్లా అనుబంధం

15 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి

# న్యాయం చేయాలి

◆ ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని సేవాలాల్ సేన జిల్లా కమిటీ సోమవారం ఎస్పీ కి వినతి పత్రం ఇచ్చారు. భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరంసోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నేడు జిల్లాకు మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి,**: రాష్ట్ర రెవెన్యూ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో పర్యటించానున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2. 45 కు బూర్గంపహాడ్ మండలం తాళ్ల గోమ్మూరు లో అంగన్వాడీ, పంచాయతీ కార్యాలయాలు ప్రారంభిస్తారు. 3.45 కు మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో బాలికల ఆశ్రమ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. 4 గంటలకు పినపాక నియోజకవర్గానికి సంబంధించి జిల్లా అధికార్లతో సమీక్ష నిర్వహిస్తారు.

## జూలూరుపాడు అటవీరేంజిలో

# పులి సంచారం

■ శునకాన్ని లాక్కెళ్లి ఆరగించినట్లు నిర్ధారణ

■ పులి సంచరించిన పొలాల్లో అటవీ అధికారులు, సిబ్బంది పరిశీలన



**జూలూరుపాడు-నవభూమి బ్యూరో:** జూలూరుపాడు అటవీ రేంజి పరిధిలో పెద్దపులి సంచారం వాస్తవమేనని అటవీ శాఖ అధికారులు తేల్చారు. కొద్ది రోజులు గా స్థానికంగా పులి సంచరిస్తుందనే విషయంపై పలు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో తొలుత అటవీ అధికారులు పులికాదంటూ కొట్టిపారేశారు. సోమవారం జూలూరుపాడు అటవీరేంజి పరిధిలోని మున్యాతండా పంట పొలాల్లో పాదముద్రల ను ఎఫ్ఆర్వో ప్రసాదరావు, సిబ్బంది వెళ్లి పరిశీలించారు. 90 శాతం పులి అడుగులను పోలి ఉన్నాయని, పెద్దపులిగానే భావించి ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. నాలుగు రోజుల క్రితం ఓ రైతు శునకాన్ని పొలం వద్ద కట్టేసి ఉంచగా దాన్ని గుట్టపైకి లాక్కెళ్లి తినేసిందని తెలిపారు. దీని ఆధారంగా జూలూరుపాడు-తల్లాడ అటవీ రేంజి ప్రాంతంలో అది సంచరిస్తున్నట్లు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళ పొలాల వైపు వెళ్లొద్దని గ్రామాల్లో చాటింపు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రేంజిల సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ దాని కదలికలపై పది రోజులపాటు నిఘా పెడుతున్నామని, ప్రజలెవరూ దానికి హాని తలపెట్టొద్దన్నారు. తనకు ప్రమాదమని భావించిన సందర్భంలో పులి దాడికి పాల్పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు.

# గిరిపుత్రికకు వైద్య సీటు

■ మెడికల్ సీటుకు ఫీజు కట్టలేని పేదరికం

■ గత ఏడాది సీటు వచ్చినా చేరని భార్గవి

■ దాతలు ఆదుకోవాలని తల్లితండ్రుల విజ్ఞప్తి



**సత్తుపల్లి-నవభూమిప్రతినిధి:** వైద్యురాలిగా ఎదిగి సమాజానికి తన వంతు సేవ చేయాలన్న ఆలోచనతో బైపీసీ కోర్సును ఎంచుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువతి నాలుగేళ్ల క్రితమే నీట్లో ప్రతిభ చూపినా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ముందుకెళ్లలేక పోయింది. ఎలాగైనా వైద్యవిద్య చదవాలనే తలంపుతో ఈ ఏడాది నీట్ పరీక్ష రాసి ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ మళ్లీ పేదరికమే ఆ విద్యార్థిని పురోగతికి ప్రతిబంధకంగా మారింది.

సత్తుపల్లి పట్టణ పరిధిలోని గుడిపాడుకు చెందిన నాయకపోడు గిరిజన దంపతులు రాజిని ప్రసాద్, నాగమణి కుమార్తె శివభార్గవి. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబంలో జన్మించిన శివభార్గవి ఐదో తరగతి వరకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుకుంది. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్య చదివి, ఖమ్మంలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ గురుకుల కళాశాలలో 2020లోనే ఇంటర్ (బైపీసీ) పూర్తి చేసింది. అదే ఏడాది నీట్ పరీక్ష రాసి కేటగిరీ విభాగంలో ర్యాంక్ సాధించినా వైద్యవిద్య చదివేందుకు కావల్సిన కనీస పరిస్థితులు లేక విరమించుకుంది. కానీ ఎలాగైనా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని భావించి తల్లిదండ్రులను ఒప్పించి మళ్లీ నీట్ ప్రవేశ పరీక్ష రాసింది. కోచింగ్ సెంటర్లకు వెళ్లి కుస్తీపడితే తప్ప ప్రవేశం దొరకని కోర్సులో సీటు కోసం ఇంట్లోనే ఉంటూ యూట్యూబ్ తరగతుల సాయంతో సిద్ధమైంది.

ఈ ఏడాది నీట్లో స్టేట్ ర్యాంకు 7,146, ఎస్టీ కేటగిరీ ర్యాంకు 567 సాధించింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో డాక్టర్ పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాలలో శివభార్గవికి సీటు వచ్చింది. 'ఏ' కేటగిరీ విభాగంలో ఏడాదికి రూ.2.5 లక్షల చొప్పున వైద్యవిద్యకు దాదాపు రూ.12.5 లక్షలు అవసరమవుతాయి. రీయింబర్స్ రూపంలో చాలా స్వల్ప మొత్తంలోనే మినహాయింపు ఉంటుంది. ఈ నేపథ్యంలో చదువుకోవాలన్న బిడ్డ తపనను చూస్తున్న తల్లిదండ్రులు ఏం చేయాలో తోచని స్థితిలో కుమిలిపోతున్నారు. కళాశాల రుసుములు, మెటీరియల్స్, పుస్తకాల కొనుగోలుకు సాయం అందించి తమ కుమార్తె చదువుకు అండగా నిలవాలని దాతలను వేడుకుంటున్నారు. **దాతలు సంప్రదించాల్సిన నంబరు: 9394450050**

# ప్రాణం తీసిన సైకిల్ సవారీ

## కడుపు భాగంలో హ్యాండిల్ తగిలి బాలుడి మృతి

**మధిర-నవభూమి:** వేసవి సెలవులు కావటంతో స్నేహితుణ్ని ఎక్కించుకుని సరదాగా సైకిలు తొక్కుతున్న ఓ బాలుడు ప్రమాదవశాత్తు కిందపడి అస్వస్థతకు గురై మృత్యువాత పడ్డాడు.

మధిర పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.. మహదేవపురం గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ ఆటో డ్రైవర్. ఇతనికి కుమారుడు మనోజ్కుమార్(14), కుమార్తె సంతానం. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మనోజ్ తొమ్మిదో తరగతి, అతని చెల్లి ఏడో తరగతి చదువుతున్నారు. వేసవి సెలవులు కావటంతో ఈనెల 11న మనోజ్ సైకిల్పై తన స్నేహితుడు విక్కీని వెనక కూర్చోబెట్టుకుని తొక్కుతున్నాడు. వేగంగా వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఈ సమయంలో కడుపు హ్యాండిల్ బలంగా గుద్దుకోవటంతో అంతర్గత గాయాలయ్యాయి. నొప్పి తీవ్రం కావటంతో 12న మధిరలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. స్కానింగ్ చేసిన వైద్యులు ఖమ్మం తీసుకెళ్లాలని సూచించారు. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో అదే రోజు బాలునికి శస్త్రచికిత్స చేశారు. పరిస్థితి విషమించి 13న సాయంత్రం బాలుడు చనిపోయాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

## డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి



**చర్ల అక్టోబర్ 14 నవభూమి ప్రతినిది,** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో స్థానిక రాజయ్య నగర్, సాయి నగర్ ప్రజలకు ఎంతో ఇబ్బందిగా ఉన్నా డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని ఆయా శాఖ మహాసభలో తీర్మానించడం జరిగింది. కాంట్రాక్టుల కాసుల కోసం ఇష్టానుసారంగా ఇళ్ళ మధ్యలో నిర్మించిన చర్ల మేజర్ గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ వలన ఆ ప్రాంత వాసులకు అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ఈగలు, దోమలు అత్యధికంగా ప్రబలడం వలన విషజ్వరాలు సోకుతున్నాయని నిరుపేద ప్రజలు వైద్య ఖర్చులు లేక నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్ల మేజర్ గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ పై దృష్టి సారించి వెంటనే తొలగించాలని సిపిఎం పార్టీ రాజయ్య నగర్, సాయి నగర్ కాలనీల మొదటి శాఖ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని మండల కార్యదర్శి మచ్చా రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి జరిగిన సిపిఎం పార్టీ మొదటి శాఖ మహాసభ లో డంపింగ్ యార్డ్ తొలగించడంతో పాటు, అంగన్వాడి కేంద్రం కావాలని, హెల్త్ సబ్ సెంటర్ నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు , వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, సిమెంటు రహదారులు నిర్మించాలని శాఖా సభ్యులు తీర్మానం చేయడం జరిగిందని కార్యదర్శి తెలిపారు. తొలుత సాయి నగర్ శాఖా మహాసభలో సాయి నగర్ శాఖ నూతన కార్యదర్శిగా దున్న శివ సాయిని సభ్యులు ఏకగ్రీవంగా ఎంచుకోవడం జరిగింది. సాయి నగర్ లో ఉన్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా రాజయ్య నగర్ శాఖ మహాసభలో రాజయ్య నగర్ శాఖ కార్యదర్శిగా మళ్లీ దొడ్డి హరినాగ వర్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇరువురు శాఖ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై ఉద్యమించడానికి నిత్యం కృషి చేస్తామని అన్నారు. జిల్లా, మండల పార్టీ పిలుపుమేరకు నిత్యం పాటుపడతామని నెలనెలా శాఖా సమావేశాలు నిర్వహిస్తామని, పార్టీ ప్రతి పోరాటాల్లో పాల్గొంటామని రెండు శాఖల సభ్యులు, కార్యదర్శులు పార్టీకి హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బందెల చంటి, ఆయా శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు రూ. 500 బోనస్: ఎమ్మెల్యే రాగమయి

### ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 14 :** సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద ప్రారంభించారు. సన్న రకం వడ్లకు రూ 500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రం ఐకేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోనే తొలిసారి ప్రారంభించామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తోందన్నారు. మండల పరిధిలో ఉన్న రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ సన్న రకం వరి క్వింటాకు రూ. 2320, కామన్ గ్రేడ్ సన్న రకం రూ. 2,300 తో కలిసి బోనస్ రూ. 500 నేరుగా రైతులు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏపీఎం సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొడ కృష్ణ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# టీజేయస్‌లో సభ్యత్వం జోరు

**గుండాల అక్టోబర్13 నవభూమి :** పినపాక నియోజకవర్గంలో తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని గత వారం రోజులుగా వివిధ మండలాల్లో చేస్తున్నారు. దానిలో భాగంగా గుండాల మండలానికి టిజెఎస్రా రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్ రావు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ సభ్యత్వాలపై సమీక్ష చేశాం, పార్టీ సమావేశం జరుపుకొని సభ్యత్వాలు ఇంకా పెద్ద సంఖ్యలో నమోదు చేయాలని నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గానికి జిల్లాలో 1000 క్రియేషన్ సభ్యత్వాలు 4000 ప్రాథమిక సభ్యత్వాలు పూర్తి చేయాలని, టార్గెట్ గా రాష్ట్ర పార్టీ పెట్టింది దానిలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ఉమ్మడి జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతా ఉంది, జిల్లాకు సంబంధించి సభ్యత్వాలు సమీక్షకి నమోదు కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ గా జరగడ దేవదానం, పగడాల కర్ణాకర్ రెడ్డి ని నియమిస్తూ ఆదేశాల ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సూచనలు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దాన్ని పురస్కరించుకొని సభ్యత్వాల కార్యక్రమం నడిపిస్తాము. నియోజకవర్గ కో ఆర్డినేటర్ లేనటువంటి పగడాల మూల నాగిరెడ్డి, సురకంటి ప్రభాకర్ రెడ్డి కూడా నాతోపాటు జిల్లా నియోజకవర్గంలో పర్యటిస్తారు, అదేవిధంగా గుండాల మండలంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, మండల నాయకులు గడ్డం భద్రం, గడ్డం రాములు, తదితరులు కుంజా రామ్మూర్తి వీళ్ళు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. మెంబర్షిప్ త్వరలో 16 నుంచి 25 లోపల పూర్తి చేయాలని చెప్పి ఆదేశాలు కూడా జరిగింది. ఖమ్మంలో ఉమ్మడి జిల్లా నియోజకవర్గ నమోదు సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ల సమావేశాన్ని ఖమ్మంలో 16వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో సమీక్ష పూర్తి చేసి సభ్యత్వ సమీక్ష పూర్తి చేసి మరి జిల్లాలో ఉమ్మడి జిల్లా గ్రీనరీకి తేదీ నిర్ణయించి సభ్యత్వాలు టార్గెట్ పూర్ అయితే వెంటనే జిల్లా ఎన్నికలు పంపండి జిల్లాకు విడివిడిగా నైనా సంయుక్తంగా నైనను జరిపి రెండు జిల్లాలకు కార్యవర్గం ఏర్పాటు చేయబోతున్నాం రెండు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి పరిపాలన ప్రజాస్వామ్య బద్దంగా నడుస్తోంది ఈ ప్రభుత్వాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది కొంతమంది శాసనసభ్యుల స్థాయిలోనే కొన్ని లోపాలు జరుగుతున్నాయి. ఆ లోపాలను సర్దించుకోకపోతే కాంగ్రెస్ పార్టీకి భారీగా దెబ్బ తగులుతుంది ముఖ్యమంత్రి



గారి నిర్ణయాలను వారు తూచా తప్పకుండా అమలు చేసి ప్రజాసంబద్ధంగా వివరించుకోవాలి. మా పార్టీ ఈ రాష్ట్రంలో ఏ సీటు పోటీ చేయకుండా దేశరదుగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అనేక సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలబడడం ఉద్యమకారులంతా నిజమైన ఉద్యమకారులు పెద్దలు ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచే అంతవరకు ఈ ప్రభుత్వాన్ని ధోకాలేదు, కానీ మమ్ములను ఏదో చేతకాని వాళ్ళు చూడడం కరెక్ట్ కాదు కాంగ్రెస్ పార్టీ వాళ్లు నియోజకవర్గాల్లో వేసేటువంటి కమిటీలు అవుతున్నాయి. ఇందిరమ్మ కమిటీలలో మిగతా కమిటీలలో కూడా పార్టీ ప్రాతిని జరిపియాలి తర్వాత ఇందులో మిల్లల్లో కూడా అమ్మ పార్టీకి కోటని ఇవ్వాల్సిన చెప్పి డిమాండ్ చేస్తాం రాష్ట్రంలో ఇవాళ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంది గత ప్రభుత్వం పొట్టి కాళీ డబ్బా ఖాళీ బడ్జెట్ ఇచ్చిపోయి అప్పులు చూపించి వెళ్లిపోయిన ప్రభుత్వం ఇవాళ రోజు రోజుకు రేవంత్ రెడ్డి గారిని ఏదో తప్పు పడుతున్నట్టుగా ప్రజాసంకల్పం గా మారినట్టుగా దుష్ప్రచారం చేస్తుండ్రు ఏ ఒక్క వారి ఇచ్చిన హామీలు అమలు చేయలేరు ప్రధానంగా నిరుద్యోగులకు 316 రూపాయలు కానీయండి దళితులకు మూడెకరాల భూమి గానీ దళిత బంధు కానండి మరో రకమైనటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను స్థిరోధకరించి తన కాంగ్రెస్ పార్టీని ఏదో బదనాన చేయాలని చెప్పి విఆర్ఎస్ పార్టీ కుట్ర పన్నుతోంది ఈ కుట్రన్ ప్రజలందరూ గమనిస్తూ ఉండరు. ఈ యొక్క ప్రజలందరూ కూడా దీని గమనించి రైతుల రుణమాఫీ విషయంలో సమగ్రమైన నిర్ణయం తీసుకున్నారు కొన్ని సాంకేతిక పనులు లోపాలనగా పూలంగా కొన్ని రద్దుకారి మాట నిజమే బువాటిని కూడా అగ్రికల్చర్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేసింది అని చెప్పి మనవి చేస్తున్నాము

# పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పన

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- 5 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- పాలేరులో 2, సత్తుపల్లిలో 3
- ఓటర్ జాబితా సవరణ (ఎస్.ఎస్.ఆర్. -2025)
- నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 14:** ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశగా ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపు, చేర్పులు, మార్పులతో పాటు, జాబితాలో ఓటర్ ల ఫోటోలు స్పష్టంగా ఉండే విధంగా, బోగస్ కార్డుల ఏరివేత, మృతుల పేర్లు తొలగించి పకడ్బందీగా తుది జాబితా రూపొందించుటకు సహకరించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్నారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్.ఎస్.ఆర్-2025, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల



క్రమబద్ధీకరణ తర్వాత జిల్లాలో మొత్తం 5 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 5 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత ఖమ్మం, మధిర, వైరా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి మార్పులు లేవని, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేశామని, అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి, 2025 జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదు, చేర్పులు, మార్పులపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు నవంబర్ 9, 10వ తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారి ఓటర్ జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, భాజాపా పార్టీ ప్రతినిధి వి.రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్, భారాస పార్టీ ప్రతినిధులు కే. ఫ్రాన్సిస్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలెక్షన్ విభాగ డి.టి. అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వైఫల్యమా? అధికారుల నిర్లక్ష్యమా?

## ఏజెన్సీ ప్రాంతంపై విద్యుత్ అధికారుల చిన్నచూపు ఎందుకు?

### బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్



**చర్ల అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్థానిక పాలకుల వైఫల్యమా విద్యుత్ ఉన్నత అధికారుల నిర్లక్ష్యమా అని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ ప్రశ్నించారు. ఇందులో బాగంగా సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతంపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సాధారణ బదిలీల్లో బాగంగా మొదటి చాయిస్ ఏజెన్సీకే అని చెప్పిన సీఎం మాటలు నీటి మూటలుగానే మిగిలాయని పేర్కొన్నారు ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న ఏడిఈ, ఏఈలు బదిలీపై వెళ్లినప్పటికీ నేటికీ కొత్త అధికారులను నియమించలేదని దుయ్యబట్టారు. పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాలకే బదిలీల ప్రాదాన్యత ఉంటుందని ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ గోదావరీ పరివాహక, ఎజెన్సీ గ్రామీణ వాతావరణానికి చెందిన చర్ల మండలానికి చెందిన ఎఇ ని అత్యవసరంగా ఎందుకు బదిలీ చేయవలసి వచ్చిందో బదిలీ చేసి మరొక అదికారిని తక్షణమే ఎందుకు నియమించలేదో వరంగల్ జోన్ సిఎండీ తెలియజేయాలని అన్నారు. చర్ల ప్రాంతానికి సబ్ ఇంజనీర్ నియామకం అవసరమైనప్పటికీ ఇప్పటికీ నియమించకపోవడమెనుక ఆంతర్య మేమిటని, ఒక సెక్షన్ లో ఎఇ, ఎడి ఇ ఇద్దరూ ఉంటే నే సేవలు సరిగా అందించలేని స్థితిలో ఒకరే ఎఇ ని మాత్రమే నియమించడం నిరుపయోగమని, సిఎండి ఆదేశాను సారం విద్యుత్ అధికారులు నియామకాలు జరపాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల అవసరాలు, కష్టాలు అధికారులకు, ప్రభుత్వాలకు పట్టవా అని నిలదీశారు. తక్షణమే చర్ల మండలానికి ఎఇ ని, ఎడిఇ ని నియమించాలని లేని ఎడల ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

# ముఖ్య మంత్రి కప్-2024లో భాగంగా క్రీడా జ్యోతి ర్యాలీ

### జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి

**ఖమ్మం నగరం, నవభూమి, అక్టోబర్14:** రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి ఒలింపిక్ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో నవంబర్ లో జరుప తలపెట్టిన ముఖ్య మంత్రి కప్-2024 లో భాగంగా క్రీడాకారులు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అందరు పాల్గొనాలని జిల్లా యువజన క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి కోరారు. ఈ క్రీడోత్సవాలకు సంభందించి క్రీడా జ్యోతి ర్యాలీ ఎల్.బి స్టేడియం, హైదరాబాద్ నుండి బయలుదేరి ఈ నెల15 న మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు ఏన్కూర్ మండలం హిమాంనగర్ గ్రామం వద్ద ఖమ్మం జిల్లాలో ప్రవేశించి అక్కడ నుండి ర్యాలీగా ఖమ్మం కు చేరుకొని తదుపరి అదే రోజు సాయంత్రం 4 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు క్రీడా జ్యోతి రన్ నిర్వహించబడుతుందన్ సునీల్ రెడ్డి తెలిపారు. ఈ క్రీడా జ్యోతి ర్యాలీ మరియు రన్ కు జిల్లా లోని గౌరవ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ భాధ్యులు, జిల్లా లోని అన్ని క్రీడా సంఘాల భాధ్యులు మరియు జిల్లా లోని క్రీడాభిమానులు అందరూ పాల్గొనవలసిందిగా ఆయన తెలిపారు.

# రైతు భరోసా రాలేదు రుణమాఫీ కాలే: మహిళారైతు



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 14 నవభూమి :** ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా కార్యక్రమం విశేషం. కానీ రైతులకి వర్షాకాలం అయిపోయిన ఇంతవరకు నగదు చెల్లింపులు జరగలేదు, రుణ మాఫీ కాలేదని విరబోయిన వెంకట రమణ అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామం మహిళా రైతు తెలిజెర్ల మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- ప్రజావాణి: జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయో మెట్రిక్ అటెండెన్స్‌పై సమీక్ష









**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్14 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద తనకు కుట్టు మిషన్ శిక్షణ ఇన్స్ట్రక్టర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన పి. దేవీ కరుణ తనకు సొంత ఇంటి జాగా లేదని, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఐ విభాగానికి రాస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి రెవెన్యూ గ్రామ వాసి జొన్నలగడ్డ రాములు తన తల్లి పేరుపై ఉన్న పట్టా మీద సర్వే నెంబర్ 10 గుంటల భూమిలో 2 గుంటలలో అమ్మవారి దేవాలయం నిర్మాణం చేయగా, మిగిలిన భూమి ఆక్రమించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయో మెట్రిక్ అటెండెన్స్, వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అధికంగా పెండింగ్ ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రభుత్వ అధికారుల, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ తక్కువ నమోదు కావడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సిబ్బంది రెగ్యులర్ గా బయో మెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రభుత్వ కార్యాలయాలకు నివేదికలు సమర్పించే సమయంలో కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, పదవీ విరమణ పొందే వారికి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సన్మానించడంతో పాటు రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని, దీనికి సంబంధించి జిల్లా అధికారులు తమ కార్యాలయ పరిధిలో రిటైర్ అయ్యే వారి వివరాలు నిర్దేశిత ఫార్మాట్ లో వెంటనే అందజేయాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా పుణ్యతిధి మహోత్సవం

- ఘనంగా బాబా 106వ పుణ్యతిధి మహోత్సవం
- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల దంపతులు







**పాల్వంచ అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి,:** పాత పాల్వంచ లో గల సాయిబాబా దేవాలయంలో 106వ పుణ్యతిధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. షిర్డీ సాయిబాబా సమాధిలోకి వెళ్లిన రోజు పుణ్యతిధి ఉత్సవాలను పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు జరిపి, చివరి రోజు సోమవారం అఖండ దీపారాధన ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. పూజారి పురాణం సుమన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నాభిషేకం, కాగడా హారతి, ధునిపూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాశం నాసరయ్య, ముదిగొండ శ్రీనివాస్, చింతలచెర్వు జనార్ధన్ రెడ్డి, మహేందర్, కేశవ్, ప్రభాకర్, వనమా రాజేశ్వరి, సామ్రాజ్యం, శ్రీదేవి, వరలక్ష్మి, చైత్యన లక్ష్మి, శ్రీ లక్ష్మి, విజయలక్ష్మి, వెంకట నర్సమ్మ, విజయ జ్యోతి కుమార్, పాశం గోపాలరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 14 :** మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి మోదుగు సాధనకు గ్రామ పూర్వ విద్యార్థులు సోమవారం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సాధన హైదరాబాదులో వైద్య విద్యను అభ్యసిస్తుంది.ఆమె చిన్న తనంలోనే తల్లినికోల్పోగా, ఇటీవల ఆమె తండ్రి తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. విషయం తెలుసుకున్న గుంటుపల్లి గోపవరం పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ బాధ్యులు,సాహితీవేత్త యం రాం ప్రదీప్,జి హనుమంతురావు పూర్వ విద్యార్థులు సహకారంతో ఆమెకు వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం పదివేలు రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. తన కుటుంబంపై అభిమానంతో పేద విద్యార్థిని అయిన తనకు ఆర్థిక సహాయం అందించిన గ్రామ పూర్వ విద్యార్థులందరికీ సాధన కృతజ్ఞతలు తెలిపింది.

# రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ కమిటీ వేయాలి



**తల్లాడ, నవభూమి, అక్టోబర్ 14:** తల్లాడ మండలం సిపిఎం ఆఫీస్ లో మండల కమిటీ సమావేశం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాల్లో పార్టీ జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇల్లు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం వలన నిజమైన పేదలు నష్టపోయే ప్రమాదం ఉందని కమిటీలు పారదర్శకంగా గ్రామసభ ద్వారా నిబంధన ప్రకారం వేయాలని పేదలందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ విలువ పెట్టుకోమని విజయన మంజూరు చేయాలని సదంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన పద్ధతిలో పరుగులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు కె రమేష్ జిల్లా నాయకులు తాతా భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమొదటి మోహన్రావు శీలం పకీరమ్మ సత్తెనపల్లి నరేష్ పులి వెంకట నరసయ్య కళ్యాణపు కృష్ణయ్య తొలి కృష్ణయ్య ఆదూరు జీవరత్నం చల్లా నాగేశ్వరరావు ముచ్చింతాల చెన్నయ్య రాజబోయిన సైదులు షేక్ మస్తాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న యువకుడికి ఆర్థిక సహాయం

**గార్ల, నవభూమి, అక్టోబర్ 14 :** గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న గార్ల సినిమా హాల్ బజారుకు చెందిన మహ్మద్ ఫరీద్ కు చికిత్స కోసం గార్ల ఫ్రెండ్స్ యూత్ సభ్యులు డెబ్బై వేల 600 రూపాయిలను ఆర్థిక సహాయాన్ని అందించారు. పేద కుటుంబానికి చెందిన ఫరీద్ కు తమ వంతు సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ లో ఉన్న ఫరీద్ ను యూత్ సభ్యులు కలిసి పరామర్శించి నగదు మొత్తాన్ని బాధితుడి భార్య కు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కందునూరి శ్రీనివాస్, రహీం ఖాన్, షబ్బీర్ ఖాన్, షేక్ యాకుబ్ పాషా, బాబు లాల్, శ్రీ కాంత్, అఫ్జల్ బేగ్, నరేష్, విజయ్, యాకుబ్ పాషా, సత్తి, జాన్ ఖాన్, అక్బర్ పాషా, మెహరాజ్, సలీం, అఖిల్, దుర్గాప్రసాద్, కిషోర్, రాజేందర్, సద్దాం, నాని, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా తిమ్మంపేట ఎత్తిపోతల పథకం

- ఆయకట్టు రైతుల పొలాలకు అందని సాగునీరు
- ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం
- ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందించాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**ములకలపల్లి అక్టోబర్ 14 నవభూమి :** ములకలపల్లి మండలంలో తిమ్మంపేట పంచాయతీ పరిధిలో గల తిమ్మంపేట గ్రామంలో ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ మాట్లాడుతూ మండల పరిధిలో తిమ్మంపేట గ్రామంలో పాములేరు వాగు పై నిర్మించిన ఎత్తిపోతల పథకం నిర్మాణం. నిరుపయోగంగా ఉన్నదని ముందస్తు అంచనా ప్రణాలిక లేకుండా 9 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం కాంట్రాక్ట్ నాణ్యత లేకుండా నిర్మించారని ఆరోపించారు. ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 1000 ఎకరాలు ఆయకట్టు స్థిరకరణ తో తిమ్మంపేట పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రారంభించిన ఎత్తిపోతల పథకం. అధికారుల పర్యవేక్షణ కరువై గుత్తేదారు ఇష్టరాజ్యంగా నాణ్యతగా పనులు చేయకపోవడం నిర్మాణం పూర్తయిన ఏళ్ల గడుస్తున్నా ఇంకా ప్రారంభించక పోవడానికి కారణాలు పరిశీలించి ఆయకట్టు రైతులకు సాగునీరు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో 2016-17 సంవత్సరములో టి ఎస్ పి నిధుల ద్వారా తిమ్మంపేట గ్రామంలో ఎత్తిపోతకల పథకాన్ని, పాములేరు వాగు లో అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 365,తేదీ 28-03-2016 ద్వారా ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగిందనీ.ఈ తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని 894.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినారు.ఈ తిమ్మంపేట ఎత్తిపోతల పథకం క్రింద దాదాపు 222 మంది ఆయకట్టు రైతుల కు గను దాదాపుగా 894.00 ఎకరాల విస్తీర్ణంలో నీటిపారుదల కు ఉపయోగపడాలని నిర్మించడం జరిగింది.ఈ ఎత్తిపోతలు పథకాన్ని నిర్మించి నేటికీ తొమ్మిది సంవత్సరాలు గడిచిపోతున్న ప్రారంభానికి నోచుకోవటం లేదంటే ఈ ఎత్తిపోతల పథకం ఎంత అక్రమాలకు గురయిందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని.దీని నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని పరిశీలనాలో బయపడ్డాయని,అసలు ఈ ఎత్తిపోతల పథకం నడవడానికి,నీటి నిల్వ చేయుటకు సంబంధించిన ఏర్పాటు చెయ్యకపోవడంతో రైతుల నుండి అనేక విమర్శలు వెల్లువెత్తాయి.పంపు హౌస్ లోకి నీళ్లు వెళ్ళుట కొరకు వాగు లో నిర్మించిన ఒక పాయింట్ ప్రస్తుతం ఆ నీటి ద్వారం ఇసుక మేటలతో కురుకొని నీళ్లు ఆ మార్గం గుండా పోవడానికి సాధ్యపడనంత ఇబ్బందిగా కురుకోనీ



ఉన్నదని మండిపడ్డారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు పూర్తిగా సాగునీరు అందించాలంటే పాములేరు వాగుపై స్థిరంగా నీరు నిల్వ ఉంచుట కొరకు తగిన ప్రత్యన్మాయం కరకట్ట నిర్మించవలసి వాగులో ప్రత్యన్మాయం కరకట్ట లేకపోవడమే దీనికి కారణమని మండిపడ్డారు.రైతుల వ్యవసాయం కోసం రైతుల పొలాలలో సాగునీరు అందించుట కొరకు నిర్మించినప్పటికీని నిరుపయోగంగా వుండి దేనికి ఉపయోగపడకుండా ఉండడంతో ఈ ఎత్తిపోతల పథకం కేవలం కాంట్రాక్టర్ జేబులు నింపుకోవడానికి తప్ప రైతులకు ఉపయోగపడినది ఏదీ లేదని విమర్శించారు.ఆ మోటార్లు ఆన్ చేయాలన్న అక్కడ నీళ్లు లేవు.కావున సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క ఎత్తిపోతల పథకానికి నీటినీ నిలువ చేసే మార్గాన్ని అన్వేషించి నీరు నిల్వ ఉండేటట్లు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ యొక్క ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి,ఆయకట్టుబీ రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు చెయ్యని పక్షంలో ఆయకట్టు రైతుల పక్షాన నిలబడి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలలా కార్యదర్శి కోర్సా రామకృష్ణ కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో

# మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పర్యటన

### గిరిజన రైతులతో ముఖాముఖి



**చర్ల అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోనీ రైస్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సివికే రావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు గిరిజన రైతులతో వాద్దిపేట ముసలేరు ఎర్ర బోరు కుర్నపల్లి బత్తెనపల్లి తిప్పాపురం గ్రామాల రైతులు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ అభివృద్ధి ప్రదాత చర్ల మండలంలో తాళి పేరు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు స్ఫూర్తితో ఆయన కుమారుడు మాజీ మంత్రి తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన జలగం వెంకటరావు ట్రస్ట్ ద్వారా ఏజెన్సీలోని గిరిజన రైతుల అభివృద్ధి కోసం వారి పంటలకు సాగునీరు అందించాలని సదుద్దేశంతో మోటార్లను ఉచితంగా అందించారు. గతంలో చర్ల దుమ్ముగూడెం మండలాలకు చెందిన గిరిజన రైతులకు ఈ కార్యక్రమంలో మోటార్లను అందజేశారు. ఈ సంవత్సరం కూడా జలగం వెంగళరావు ట్రస్టు ద్వారా చర్ల మండలంలో గిరిజన రైతులకు మోటర్లు ఇవ్వనున్నట్లు మాజీ మంత్రి జలగం ప్రసాదరావు తెలిపారు రైతులు ఈ మోటార్నీ సద్వినియోగం చేసుకోవాలని ఇంకా గిరిజనులకు ఎటువంటి సహాయ సహకారాలు కావలసిన జలగం వెంగళరావు ట్రస్టు ముందు ఉంటుందని తెలియజేశారు. చర్ల మండల గిరిజన రైతులు వ్యవసాయ మోటార్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు త్వరలోనే అన్ని గ్రామాలకు మోటర్లు అందజేస్తామని మాజీ మంత్రివర్యులు ప్రసాద్ రావు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు చర్ల మండల గిరిజన రైతులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## పేదల కడుపు నింపుతున్న ఖమ్మం అన్న క్యాంటీన్











**ఖమ్మనగరం, నవభూమి, అక్టోబర్14 :** ఖమ్మం నగరంలోని అన్న క్యాంటిన్ కు రోజురోజుకు ఆదరణ పెరుగుతూ వస్తుంది. జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ వీరాభిమాని నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో ఈ అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్నారు. గత 21 రోజులుగా నడుస్తున్న ఈ అన్న క్యాంటిన్ ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నారు. ఈ సంధ్బంగా నల్లమల రంజిత్ మాట్లాడుతూ 21వ రోజు సోమవారం అన్న క్యాంటీన్ లో 200 మందికి భోజనాలకి సహకరించిన వారి పేర్లను నిర్వాహకులు రంజిత్ తెలియజేశారు. సోమవారం చల్ల గుండ్ల లెనిన్ జన్మదిన సందర్బంగా 25కేజీల రైస్, ప్రతాపనేని బాలకృష్ణ జన్మదిన సందర్బంగా 25 కేజీల రైస్, మైలవరపు విష్ణు దత్త జన్మదిన సందర్బంగా వారి తాతయ్య రామమోహన్ రావు 25 కేజీల రైస్, పెద్దినేని వికాస్ కుమార్తె జాహ్నవి జన్మదిన సందర్బంగా 50కేజీల రైస్, నల్లమల రంజిత్ స్నేహితుడు సలాం అంజుమ్,అన్షిన్ పిల్లల పేర్ల మీద 25 కేజీ ల రైస్ బ్యాగ్ ని అన్న క్యాంటీన్ లో ప్రతి రోజు జరిగే 200 మంది భోజనాల తయారీకి సహకరించారని తెలిపారు. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ అన్నా క్యాంటీన్ కి పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్బంగా లేదా కుటుంబ సభ్యుల పేరు మీద అన్నగారి మీద అభిమానంతో మీలో ఎవరైనా అన్నదానం చేయాలి అని అనుకుంటే మొబైల్ నెంబర్ 9701446072 సంప్రదించగలరని కోరారు.

### సాగర్‌కు జరిగిన అన్యాయాన్ని

# ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతా

- మృతికి కారకులైన పోలీస్ అధికారులు సస్పెండ్ చేయాలి
- కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటా
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్







**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 14 :** గంజాయి కేసులో పలు ఆరోపణలు ఎదుర్కొంటూ ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ సాగర్ కు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సాగర్ మృతదేహాన్ని సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి ఇంటికి తీసుకొచ్చారు. మృతదేహం పై ఎమ్మెల్యే పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. భార్య పిల్లలను కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని హామీలు ఇచ్చారు. మృతదేహం ఏనుకూరు రాగానే తోటి స్నేహితులు,కుటుంబ సభ్యులు,బంధువులు, జన్నారం క్రాస్ రోడ్ నుండి ఇంటి వద్దకు పోలీసు బందోబస్తు మధ్య ఊరేగింపుగా మృతదేహాన్ని ఇంటి వద్దకు చేర్చారు. మృతదేహం ఇంటికి రాగానే బంధువులు భార్య పిల్లలు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సాగర్ మృతదేహం ఇంటి వద్దకు వచ్చిందని విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దహన సంస్కార కార్యక్రమాని. కుటుంబ సభ్యులకు లక్ష ఇరవై వేల రూపాయలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్పీ రోహిత్ ఇరువురు కలిసి మాట్లాడి ప్రభుత్వ పరంగా సాగర కుటుంబానికి అన్ని విధాల న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఖమ్మం జిల్లాలోని, పోలీస్ అధికారులతో పాటు అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.

# ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోండి

■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి, :** ప్రజావాణి ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు. టేకులపల్లి మండలం పాను గోతు తండాకు చెందిన భూక్య మంగి ( వికలాంగుడు) మాకు సరైన ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలంగాణ ప్రభుత్వం ఇల్లు కొరకు పెట్టే ఏ పథకానికి అయినా మమ్మల్ని మొదటి విడతలోనే అర్హులుగా ప్రకటించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు. మణుగూరు విటల్ రావు నగర్ కు చెందిన రావుల కుమారస్వామి వికలాంగుడినైన నేను మణుగూరు మున్సిపాలిటీలో వాటర్ బిల్ కలెక్టర్ గా, వాల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న నాకు మేజర్ ఆక్సిడెంట్ అయినందువల్ల విధులకు రాలేకపోయినాను. మొన్నటి వరకు నా ఉద్యోగం నాకు ఇస్తామని ఇప్పుడు కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ దగ్గర నుంచి లెటర్ తెస్తేనే నీ ఉద్యోగం ఇస్తామని కమిషనర్ ఇబ్బంది పెడుతున్నారని కావున నా ఉద్యోగం నాకు ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. బొల్లోరి గూడెం న్యూ పాల్వంచ మండలం కు చెందిన బొల్లి రవి గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ అందడం లేదని మాకు ఫ్రీ కరెంట్ ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖకు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు గ్రామానికి చెందిన గోనెల బ్రహ్మం 0.1600 కుంటలకు పాస్ బుక్కులో తప్పులను సరి చేయుటకు దరఖాస్తు చేసి ఉన్నానని దరఖాస్తు చేసుకొని మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు ఎటువంటి పాస్ బుక్ సరి కాలేదని తాసిల్దార్ కార్యాలయంలో ఈ విషయం గురించి అడగగా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నదని నా యొక్క పాసుబుక్కులో త్వరితగతిన తప్పులను సరి చేపించి న్యాయం చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈడియం కు ఎండార్స్ చేశారు. డేగల నాగమణి ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామం వారు కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ పనిచేస్తున్నామని, మా వృత్తికి అవసరమైన కుట్టు మిషన్ కొనుగోలుకు రుణ సహాయం కోసం చేసుకున్న దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ సంక్షేమ ఎండార్స్ చేయడం జరిగింది.



# ఇంటింటి సర్వేలో ముస్లిం మైనారిటీలను కూడా చేర్చాలి

## మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

## జీవో నంబర్ 18 ను సవరించాలి



**పాల్వంచ అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో భాగంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో ముస్లిం మైనార్టీ వర్గాలను కూడా చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీల కన్న ముస్లిం మైనారిటీల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని గతంలో పలు సర్వేలు పేర్కొన్నడం జరిగిందనీ, ఈ సర్వేలన్నీ కేంద్రం లోని గత కాంగ్రెస్ హాయంలోనే ఏర్పాటు చేయబడినవే అన్నారు. రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యస్సీ, యస్టీ, బీసీ లకు చేపడుతున్న ఇంటింటి సర్వే లో ముస్లిం మైనారిటీ లను కూడా జత చేసినట్లైతే ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక , ఆర్థిక, విద్యా పరిస్థితుల సమగ్ర నివేదిక ఆధారంగా ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 10వ తేదీన జారీ చేయబడిన ఇంటింటి సర్వే జీవో నంబర్ 18 ను సవరించి, ఈ సర్వేలో ముస్లిం మైనారిటీ వర్గాలను కూడా జత చేయాలని కోరారు.

# నవభారత్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు ప్రారంభం

**పాల్వంచ అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి :** పట్టణ పరిధి లోని నవనగర్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుండి 17 వరకు నిర్వహించనున్న పవిత్రోత్సవాలు సోమవారం ప్రారంభమ య్యాయి. అత్యంత వైభవంగా పవిత్ర ఉత్సవాలునిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నవభారత వెంకటేశ్వర దేవస్థానంలో 16న పుర వీధుల్లో ఊరేగింపు, 17న పూర్ణాహుతి, నవ కలశాలకు తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. స్వామి వారి సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.





# వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 14 :** ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గలవారు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు (రేడియో డయాగ్నాసిస్, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, రెస్పిరేటరీ మెడిసిన్), ఐసియూ సేవలు అందించగల 5 సిఏఎస్ స్పెషలిస్ట్ (అనేస్థిషియా, 2 జనరల్ మెడిసిన్, 2 పల్మనరీ మెడిసిన్) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు నిర్ణయించామని అన్నారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 19 సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అక్టోబర్ 21న ఇంటర్వ్యూ ద్వారా పోస్టులలో నియమించడం జరుగుతుందని, విద్యార్హతలు, నియమ నిబంధనలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://khammam.telangana.gov.in లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.org నందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ త్రిమాతా దేవాలయం, పాత కొత్తగూడెం అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మ వారిని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మ దయతో అందరు బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మల్లు నందిని పూజలు

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 14:** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారికి,అమ్మవారికి నందిని పట్టు వస్త్రాలు సమ్పరించారు.ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు.అనంతరం అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదములను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెంట్ కే విజయకుమారి,ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్ శర్మ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, బొగ్గుల గోవర్ధన రెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,వేజండ్ల సాయికుమార్,రాజీవ్ గాంధీ,అయిలూరి రంగారెడ్డి,షేక్ ఇస్మాయిల్, తదితర కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర బొగ్గు శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులు



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి :**వరంగల్ కు విచ్చేసిన బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని సోమవారం కలిసి, సింగరేణి విశ్రాంత కార్మికులకుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. గత 27 సంవత్సరాల కోల్ పెన్షన్ పెరుగటం లేదని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ బోర్డ్ తీసుకొనే నిర్ణయాలు అమలుచేయడం లేదని, రిటైర్డ్ కార్మికులకు అపరిమిత ఉచిత వైద్య సౌకర్యం కేంద్ర ప్రభుత్వము ద్వారా అందించాలని, తెల్ల రేషన్ కార్డు కు అర్హత కల్పించేలాగా రాష్ట్ర ప్రభుత్వం తో చెప్పాలని,చమురు సంస్థలలో అమలు పరుస్తున్న ప్రత్యేక నగదు, పథకాన్ని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ప్రవేశ పెట్టాలని, లాభాలలో వాటా సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కూడా చెల్లించాలని, అతి తక్కువ కోల్ పెన్షన్ పొందుతున్న విశ్రాంత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వృద్ధాప్య ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారేపల్లి బాబు రావు, సారంగా చారి, ప్రకాష్ చారి, ఎస్. ప్రభాకర్, వి.చంద్ర శేఖర్, మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో బీజేపీ సభ్యత్వంపై సమీక్షా సమావేశం

## పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి :**ఉమ్మడి ఖమ్మం - వరంగల్ జిల్లా ల సభ్యత్వ నమోదు -2024 కు సంబంధించి వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నియోజకవర్గ కన్వీనర్లు కుంజా ధర్మ (భద్రాచలం), పొనిశెట్టి వెంకటేశ్వర్లు (కొత్తగూడెం), పోడియం బాలరాజు (పినపాక ), గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావుపేట) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతు పూర్తి సమస్యాత్మకమైన అడవి ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లాలో సభ్యత్వాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకొని ప్రశంశించారు. పార్టీ లోని ప్రతి నాయకుడు తప్పనిసరిగా వారి వారి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చెయ్యాలన్నారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఎన్నికల్లో ఇంచార్జ్ గా వ్యవహరించి అత్యధికంగా సీట్లు ఓట్లు సాధించడానికి ఎనలేని కృషి చేసిన కిషన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు.

# పేకాట స్థావరాలపై దాడి

**ములకలపల్లి అక్టోబర్ 14 నవభూమి** : ములకలపల్లి మండల కేంద్రం లో గల విజయపురి కాలనీ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, 1900 రూపాయల నగదు.ఒక సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నారు.స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అన్ని దానాలా కన్నా... అన్నదానం మిన్న

### ఆలయ చైర్మన్ వనమా రాఘవేంద్రరావు







**పాల్వంచ అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** అన్ని దానాలా కన్నా... అన్న దానం మిన్న అని పాత పాల్వంచ లో గల శ్రీ సద్గురు సాయిబాబా దేవాలయ చైర్మన్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు అన్నారు. బాబా వారి 106వ పుణ్యతిథి మహోత్సవ సందర్భంగా సోమవారం అయన తన సతీమణి బేబీ సరోజినీతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ అన్నం పర బ్రహ్మ స్వరూప మన్నారు. నిండు మనస్సు తో స్వామి వారిని కొలిస్తే, అయన కరుణ కటాక్షలు ఎల్లా వేళల ఉంటాయాన్నారు. ఈ కార్యక్రమం లో కొత్వాల సత్యనారాయణ, ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, మల్లెల నాగేంద్రరావు, పిల్లల శ్రీదేవి, ప్రభాకర్, వాసుమల్ల గౌతమ్, కాలనీ మహిళలు, బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐలో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లో ప్రవేశాలు

### ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్



**మణుగూరు అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన 6 కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో అత్యధిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1 సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్ సి ఎన్ సీ మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారు. %ష్ట్రజు://ఱ.ఎవశ్రీఖఅస్త్రుఖుఖ.స్త్రశీజ.ఱఅ% లో ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కి వచ్చి ప్రవేశం పొందగలరు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

# వరంగల్‌లో బీజేపీ సభ్యత్వంపై సమీక్ష సమావేశం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు





**పాల్వంచ అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి,:** ఉమ్మడి ఖమ్మం - వరంగల్ జిల్లా ల సభ్యత్వ నమోదు -2024 కు సంబంధించి వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశం లో కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె వి రంగా కిరణ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నియోజకవర్గ కన్వీనర్లు కుంజా ధర్మ (భద్రాచలం), పొనిశెట్టి వెంకటేశ్వర్లు (కొత్తగూడెం), పోడియం బాలరాజు (పినపాక ), గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావుపేట) పాల్గొన్నారని వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గారు మాట్లాడుతు పూర్తి సమస్యాత్మక మైన అడవి ప్రాంతమ యిన కొత్తగూడెం జిల్లా లో సభ్యత్వాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసు కొని ప్రశంసించినట్లు పొనిశెట్టి తెలిపారు. పార్టీ లోని ప్రతి నాయకుడు తప్పని సరిగా వారి, వారి పోలింగ్ బూత్ లో రెండు వందల సభ్యత్వాలు చెయ్యాలని తెలిపినట్టు వివరించారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఎన్నికల్లో ఇంచార్జ్ గా వ్యవహరించి అత్యధికంగా సీట్లు, ఓట్లు సాధించడానికి ఎనలేని కృషి చేసిన కిషన్ రెడ్డి ని బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ శాలువాతో సత్కరించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్, కుంజా ధర్మ, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పోడియం బాలరాజు, గొట్టిపోళ్ల శ్రీనివాస రావు పాల్గొన్నట్టు పొనిశెట్టి తెలిపారు.

# ఐటీడిఏలో బాధ్యతలు స్వీకరించిన అధికారులు



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** ఐటీడీఏ కార్యాలయంలోని విద్యుత్ శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టి వేణు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో ఏడిఈ ఆపరేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీ పై ఐటీడిఏ కు వచ్చారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ మరియు విద్యుత్ విభాగం ఏ ఈ మునీర్ పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందనలు తెలిపారు. అటవీ హక్కు చట్టం విభాగంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ (ఎఫ్ ఏ సి) గా ఎం. లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు (ఎలక్షన్) విభాగంలో విధులు నిర్వహిస్తూ, బదిలీపై ఐటీ డి ఏ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ విభాగంలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# ధన్బాద్ అంగన్వాడి కేంద్రం సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన భూక్య శ్రీదేవి నాయక్



**రుద్రంపూర్ అక్టోబర్14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో అంగన్వాడి కేంద్రం ఉంది. ఆ అంగన్వాడీ కేంద్రం కోతుల కారణంగా పైకప్పు పగిలిపోయి వర్షం నీరు పడుతుంది. అంతేకాకుండా ఇరువైపులా తలుపులు కూడా సరిగా లేకపోవడంతో కోతులు ఆవులు పందులు కుక్కలు అంగన్వాడి కేంద్రంలోకి ప్రవేశించి చిన్నపిల్లలపై గర్భిణీలపై దాడి చేసి గాయాల పాలు చేస్తున్నాయి. పలు సందర్భాల్లో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న ఫలితం లేదు. గ్రామస్తులే కలిసికట్టుగా తాత్కాలికమైన మరమ్మతులు చేయించినప్పటికీ అవి ఎన్నో రోజులు ఆగడం లేదు. కాగా సమస్య మరింత పెద్దదవుతుంది. గర్భిణీలకు చిన్న పిల్లలకు ఆహారం వండడానికి కూడా కనీస వసతులు లేవు. సింగరేణి పైపులైన్ ద్వారా వచ్చే మంచినీటి పైపులను కూడా నిలిపివేశారు. పిల్లలు గర్భిణీ స్త్రీలు పడే అవస్థలను ఇబ్బందులను ప్రజావాణి కేంద్రంగా భూక్య శ్రీదేవి నాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళింది. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ఈ సమస్యకి సత్వర పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జేమ్స్ సునీల్, కీర్తి కుమార్, గోపి,మంద శ్రీరాములు, నందన్, ప్రేమ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పాతపాల్వంచలోని శ్రీ సద్గురు సాయిబాబా దేవాలయంలో

### ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన

### ఆలయ చైర్మన్ వనమా రాఘవేంద్రరావు - బేబీ సరోజినీ దంపతులు



**కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి జిల్లా బ్యూరో చీఫ్ :** పాతపాల్వంచలోని శ్రీ సద్గురు సాయిబాబా దేవాలయంలో ఆలయ చైర్మన్ వనమా రాఘవేంద్రరావు - బేబీ సరోజినీ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, మల్లెల నాగేంద్రరావు, పిల్లల శ్రీదేవి, ప్రభాకర్, వాసుమల్ల గౌతమ్, కాలనీ మహిళలు, బాబా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక సదస్సు

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట అక్టోబర్ 14 నవభూమి :** దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలో దైవజనులు దైవప్రసాద్ మందిరములో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ సేవకులు వారు సేవ చేస్తున్న ప్రాంతంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించే కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ఆదివాసీ పాస్టర్స్ పూర్తి స్థాయిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ప్రధాన ప్రసంగీకులు దైవజనులు టి.పి జాషువా ప్రసంగించి. ఆదివాసీ పాస్టర్స్ అభ్యున్నతికి సహకారం అందించాలని అభ్యర్థిస్తూ ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఆదివాసీ సేవకులు చేస్తున్న సేవలకు గుర్తింపు తెచ్చే విధంగా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు కె.నిరీక్షణరావు, జాతీయ ఉపాధ్యక్షులు జి.ఫిలిప్పు జాతీయ కార్యదర్శి మడివి ఎలీషా జాతీయ కోశాధికారి చింత. సామ్యూల్ రాజు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోండ్రు శ్యామ్ బాబు రాష్ట్ర కోశాధికారి కంగాల పౌలు భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు వాసం పౌలు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తాటి మూడీ, హైకోర్టు లాయర్ పెనుబెల్లి రమేష్, సోడెం వెంకట్, పాయం స్టైవెన్ దొర, సున్నం సీయోను కుమార్, బండారి జాన్, గడ్డం రాజారత్నం, మడివి జోషఫ్, కోర్స డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం

### పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

### పశు వైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ



**ములకలపల్లి అక్టోబర్ 14 నవభూమి :** ములకలపల్లి మండల వ్యాప్తంగా జాతీయ పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటువ్యాధి సోకకుండా మంగళవారం నుంచి వ్యాధి నివారణ టీకాలు మండల వ్యాప్తంగా ఉన్న పశువులకు వేస్తున్నట్లు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి రామకృష్ణ తెలిపారు. అక్టోబర్ 15వ తారీకు నుండి నవంబర్ 14 వ తారీకు వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశు వైద్య సిబ్బంది అధ్వర్యంలో పశువులకు టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని పాడి రైతులు వ్యాధి సోకకుండా పశువులకు ముందు గానే టీకాలను వేయించుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.మంగళవారం నాడు నుండి ఉచిత జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఆవులకు మరియు గేదెలకు టీకాలు చేయడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది గ్రామ పంచాయతీల లో అందుబాటులో ఉంటారని ఈ యెక్క కార్యక్రమంలో భాగంగా పశుల చెవులకు పోగులు వేస్తారని, ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వలన సూడిపోవడం, పాలు తగ్గడం అనేది ఉండదు అని వివరించారు. ఇట్టి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని మండల వైద్యాధికారి తెలిపారు.

# జూలురుపాడు ఎర్రగుట్ట ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తోంది?

### పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### ప్రజలను హెచ్చరించిన ఎఫ్ ఆర్ ఓ ప్రసాద రావు





**జూలురుపాడు,అక్టోబర్ 14 (నవభూమి ప్రతినిధి) :** జూలురు పాడు,తల్లాడ అటవీ రేంజ్ పరిధిలోని రాజుల పాలెం బీట్ మునియా తండా (ఒంటి గుడిసె) సమీప ఎర్రగుట్ట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద రావు ఒక ప్రకటన చేస్తూ ఆదివారం మునియ తండా సమీప పొలాల లో చిరుత పులి సంచరించినట్లు,ఒక రైతు తన పొలం వద్ద కోతుల బెడద నుంచి పంటను కాపాడటానికి కాపలా గా కట్టిన కుక్క సైతం ఈడ్చుకొని వెళ్లినట్లు వచ్చిన సమాచారాన్ని బట్టి సోమవారం క్షేత్ర స్థాయిలో తన సిబ్బంది తో పొలాల లో జంతు పాదముద్రలు పరిశీలించిన పిమ్మట చిరుత పులి గా అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికిప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళలలో అటవీ ప్రాంతంలో సంచరించ వద్దని హెచ్చరించారు. అది కనిపించినా దానికి హాని చేయకుండా తప్పించుకోవాలని,కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.అటవీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో వుంటారని అన్నారు.రెండు రేంజ్ ల ఉమ్మడి అటవీ ప్రాంతంలో వుండటం తో తల్లాడ రేంజ్ అధికారులకు సమాచార మిచ్చినట్లుతెలిపారు.పరిసర గ్రామాలలో హెచ్చరిక గా ప్రజలకు టమకా వేయించి సమాచారం తెలియ జేసినట్లు చెప్పారు.

# బానోత్ హుస్సేన్ పరామర్శించిన నరేష్ రెడ్డి

**తిరుమలయపాలెం నవభూమి అక్టోబర్ 14 :**తిరుమలాయపాలెం మండలం గ్రామానికి చెందిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ హుస్సేన్ ను ఖమ్మం నగరంలోని కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి సోమవారం పరామర్శించారు ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి హుస్సేన్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు నరేష్ రెడ్డి వెంట అది ఎంపీపీ బోడమంగీలాల్ కోటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.









# యువతి మృతికి సంతాపం వ్యక్తం చేసిన దుద్దుకూరు మధు



**జూలూరుపాడు,అక్టోబర్ 14 (నవభూమి ప్రతినిధి) :**మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో ఇటీవల మరణించిన ప్రియాంక దశ దిన కార్య క్రమాలు సోమవారం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి నరసింహారావు,ఎలమద్ది కామేశ్వరరావు,గుంటక నరసింహారావు, మద్దే బోయిన నరేష్,చీమకుర్తి నరేష్ పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల కార్యదర్శుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక





**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 14 :** ఎర్రుపాలెం మండలంలో ఉన్న గ్రామ కార్యదర్శులు అందరూ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం సమావేశమై మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా తక్కెళ్ళపాడు గ్రామ కార్యదర్శి ఆర్ హరికృష్ణ, అధ్యక్షుడుగా మీనవోలు గ్రామ కార్యదర్శి బి శివుడు,ఉపాధ్యక్షుడుగా జమలాపురం గ్రామ కార్యదర్శి జి కుమార్, ప్రధాన కార్యదర్శిగా భీమవరం గ్రామ కార్యదర్శి బి దినేష్,ట్రెజరర్ గా రామన్నపాలెం గ్రామ కార్యదర్శి వి గోపీచంద్, జాయింట్ సెక్రటరీగా మొలుగుమాడు గ్రామ కార్యదర్శి ఏ రాజశేఖర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా తెల్లపాలెం గ్రామ కార్యదర్శి డి హరిత, బనిగండ్లపాడు గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, సకినవీడు గ్రామ కార్యదర్శి సిహెచ్ మధు,రేమిడిచర్ల గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఎర్రుపాలెం గ్రామ కార్యదర్శి జి వేలేశ్వర్రావు,కాసవరం గ్రామ కార్యదర్శి కె నరసింహరావు లను ఎన్నిక చేసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్య దర్శులుగా ఎన్నికైన శివుడు,దినేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పని చేస్తామని తెలిపారు. అదేవిధంగా కార్యదర్శుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందు కు కృతజ్ఞతలు తెలిపారు.

# భట్టి సభ వెలవెల

**అశ్వారావుపేట-నవభూమి :** దసరా పండుగ రోజున కుటుంబంతో సంతోషంగా గడుపుదామనుకున్న అన్నదాతలను అనేక ఇక్కట్లకు గురిచేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. విద్య, ఉపాధి నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉంటున్న కొడుకులు, బిడ్డలు, అల్లుళ్లు విజయదశమికి ఇంటికొస్తే.. తీరా అదే రోజున సమావేశమంటూ అన్నదాతలను పిలుచుకెళ్లిన ప్రభుత్వం.. వారికి ఆనందం లేకుండా చేసింది. ఆపై ఆకలితో అలమటింపజేసింది. దీంతో విసుగుచెందిన కర్షకులు.. సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ప్రసంగిస్తుండగానే ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో ఖాళీ కుర్చీలకే ప్రసంగాలు వినిపించుకోవాల్సిన దుస్థితి ఉమ్మడి ఖమ్మం మంత్రులకు ఏర్పడింది.భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట ఆయిల్‌పాం ఫ్యాక్టరీలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజయదశమి రోజైన శనివారం ప్రారంభించారు.

# నేడే జూలురుపాడుకు సిఎం కప్ టార్చ్ ర్యాలీ



**జూలురుపాడు,అక్టోబర్ 14 (నవభూమి ప్రతినిధి)** :తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడానికి గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి క్రీడా కారులను తయారు చేయడానికి ముఖ్యమంత్రి కప్ ను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అదేవిధంగా 2028 లో జరిగే ఒలంపిక్ క్రీడలలో తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు పాల్గొనాలనే కృతనిచ్చేయం తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో వున్నారని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాలలో గ్రామం, మండలం,జిల్లా,రాష్ట్ర స్థాయిలో యువతను చైతన్య పరచడానికి చిహ్నంగా టార్చ్ ర్యాలీ (కాగడా యాత్ర) ను నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రానికి సి ఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ బృందం విచ్చేయనున్నట్లు తెలిపారు.కావున మండలం లోని యువకులు,క్రీడాకారులు,క్రీడాభిమానులు, ప్రజలు పాల్గొని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 19 లోపు వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి: వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాజేశ్వర్ రావు

**ఖమ్మం,నగరం, నవభూమి, అక్టోబర్14:** ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గలవారు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు (రేడియో డయాగ్నొసిస్, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, రెస్పిరేటరీ మెడిసిన్), ఐసియూ సేవలు అందించగల 5 సిఏఎస్ స్పెషలిస్ట్ (అనేస్థిషియా, 2 జనరల్ మెడిసిన్, 2 పల్మనరీ మెడిసిన్) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు నిర్ణయించామని అన్నారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 19 సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అక్టోబర్ 21న ఇంటర్వ్యూ ద్వారా పోస్టులలో నియమించడం జరుగుతుందని, విద్యార్హతలు, నియమ నిబంధనలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ %ఫ్ట్రజూం://నిఝ్ఝుఎమ్ఝివ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్సైట్ %ఫ్ట్రజూం://స్త్రఎఎనిఝ్ఝుఎమ్ఝివ.శీతీస్త్ర% నందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరా డెయిరీ ఆదర్శం కావాలి

**ఎర్రుపాలెం-నవభూమి** :రానున్న రోజుల్లో ఇందిరా మహిళా డెయిరీ విజయవంతమై దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రం, ఇందిరా మహిళా డెయిరీ యూనిట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుతో నియోజకవర్గంలోని స్వయం సహాయ సంఘాల మహిళా సభ్యులను వ్యాపారవేత్తలుగా తయారు చేయబోతున్నామని అన్నారు. మహిళలతో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇందిరా మహిళా డెయిరీను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. పాల ఉత్పత్తి, సేకరణ, విక్రయాల ద్వారా వచ్చే ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందే విధంగా ప్రాజెక్టులు రూపకల్పన చేశామని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ప్రభుత్వం రెండు గేదెలను పంపిణీ చేస్తుందన్నారు. 2010లో ఈ ప్రాజెక్టు గురించి ఆలోచన చేశానని, 2011-12 సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చానని అన్నారు. సమాజాన్ని గొప్పగా నడిపించే విధంగా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా టిఎన్‌జిఓస్ ఖమ్మం నగర యూనిట్ ఎన్నికలు

## యూనియన్‌లో పదవి మరింత బాధ్యత పెంచుతుంది




**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 14** :టి ఎన్ జి ఓస్ యూనియన్ కేంద్రసంఘం ఆదేశాలమేరకు జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టి ఎన్ జి ఓస్ ఖమ్మం నగర యూనిట్ ఎన్నికలు ఖమ్మం టీఎన్జీవోస్ ఆఫీసులో జరిగాయి. ఈ ఖమ్మం నగర యూనిట్ ఎన్నికలకు గానూ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాయల నరసింహారావుఎన్నికల అధికారిగా వ్యవహారించారు.గత వారం రోజుల ప్రక్రియ అనంతరం నామినేషన్లు ఏమీ రాకపోవడం, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఖమ్మం నగర యూనిట్ అధ్యక్షునిగా చింతల రమణ యాదవ్ , కార్యదర్శిగా పోలవరపు వీరాంజనేయులు కోశాధికారిగా కొప్పుల దిలీప్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే , వారితో పాటుగా మరో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారి వెల్లడించారు.ఎండి రఫీ,నెల్లూరి రవికుమార్,ఎం .శ్వేత కే .ప్రసన్నకుమార్ వి .శంకర్రావు టీ .కాంతారావుఐ. కిరణ్ కుమార్ ఎం .ఉదయ్ భాస్కర్ ఎస్. శ్రావణి, ఎన్. పృధ్వి, కే. పవన్ కుమార్ సి హెచ్,ప్రవీణ్యూనిట్సభ్యులుగఎన్నికయ్యారు.ఈ కమిటీ పదవీ కాలం 2024 నుండి 2027 సంవత్సరం వరకు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నికల అధికారి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడానికి సహకరించినందుకు అయన కమిటీ సభ్యులకు కృత్ఞతలు తెలిపారు.ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.నూతన కార్యవర్గానికి అభినందనలు.ఏకగ్రీవంగా ఎన్నికైన నగర యూనిట్ కార్యవర్గాన్ని జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్,టి ఎన్ జి ఓస్ యూనియన్ మాజీ కార్యదర్శి, గ%శీ%గవరపు బాలకృష్ణ నూతన కమిటీ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ లో పదవి చేపట్టడమంటే భాద్యత పెరిగిందని గుర్తేరగాలన్నారు. ప్రతీ ఉద్యోగి సమస్యను తెలుసుకొని వారికి అండగా నిలబడాలని సూచించారు. నాయకుడన్నవాడు నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, తద్వారా యూనియన్ బలోపేతమవుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆడహాక్ కమిటీ సభ్యులు జడ్. ఎస్ .జయపాల్,గుంటుపల్లి శ్రీనివాస్, కొమరగిరి దుర్గాప్రసాద్, ఎర్రా రమేష్,ఆయుష్ ప్రకాష్,తాళ్లూరి శ్రీకాంత్, బుసా చంద్ర శేఖర్ ,పెద్దినేని రాధా కృష్ణ, ముఖీథ్, మన్మధరావు నాయకులు పాల్గొన్నారు...



# సిపిఐ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయింది

- అప్పికట్ల సుధాకర్ కు ఘన నివాళి అర్పించిన సిపిఐ నాయకులు సాబీర్ పాషా
- తెలుగు దేశం పార్టీ నాయకులు అరేం రామయ్య
- కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహా రావు





**జూలురుపాడు,అక్టోబర్,14 (నవభూమి ప్రతినిధి)** :మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందినసిపిఐ నాయకులు అప్పికట్ల సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం సంస్మరణ సభకు భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ భావజాలానికి ఆకర్షితులై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి ప్రజా సమస్యల పోరాటంలో ముందున్నారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం వారి కుటుంబానికి తీవ్ర నష్టమని, అదే సమయంలో సి పి ఐ పార్టీ ఒక మంచి కార్య కర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.వారి కుటుంబానికి కమ్యూనిస్ట్ పార్టీ ఎల్లవేళలా అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా,సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు,జక్కుల రాములు,గణేష్,సిపిఐ మండల నాయకులు,ఎల్లంకి మధు,యాస రోశయ్య, చాంద్ పాషా, ఊడల సుధా,అప్పికట్ల ప్రసాద్,తదితరులు ఉన్నారు.నివాళులు అర్పించిన టిడిపి, కాంగ్రెస్ నాయకులు.అప్పికట్ల సుధాకర్ మృతికి చింతిస్తూ ఖమ్మం పార్లమెంటరీ నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అరెం రామయ్య ఆయన చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమ కారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహా రావు నివాళులు అర్పించారు.వీరితో పాటు ప్రముఖ వ్యాపారి షేక్ అన్వర్ సుధాకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్ తో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

# లేళ్ల వెంకటరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జూలూరుపాడు,అక్టోబర్ 14 (నవభూమి ప్రతినిధి)** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికైన మాజీ సొసైటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మంత్రివర్యులు పొంగులేటి కియాంతరంగికులు లేళ్ల వెంకట రెడ్డిని సోమవారం మండల కేంద్రంలో నవోదయ కాంప్లెక్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.సన్మానించి



వారిలో నున్న కృష్ణయ్య,ధరావత్ నాగేశ్వరావు,రామ్ శెట్టి నాగేశ్వరావు,తదితరులు రాంబాబు,కొల్లిపాక వెంకటేశ్వర్లు,ఎల్లంకి చిన్న ఉన్నారు.